క్లుప్తంగా

పున్న కైలాస్‌కు రక్షణ కల్పించాలి

నల్లగొండ టౌన్ : టీపీసీసీ అధికార ప్రతినిధి పున్న కైలాస్‌నేతను బెదిరించిన వ్యక్తులపై చర్యలు తీసుకుని ఆయనకు సరైన రక్షణ కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం, బీసీ, విద్యార్థి, యువజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కొంతమంది వ్యక్తులు సోషల్ మీడియా వేదికగా కైలాస్‌ను చంపుతామని బెదిరిస్తున్నారన్నారు. బాధ్యులను గుర్తించి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దుడుకు లక్ష్మీనారాయణ, వి.సైదులు, అయితగోని జనార్దన్‌గౌడ్, కర్నాటి యాదగిరి, కారింగ్ నరేష్‌గౌడ్, రామన్నగౌడ్, పున్న సత్యం, శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు సన్మానం



క్రీడాకారులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

నల్లగొండ టూటౌన్ : ఇటీవల రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి జాతీయ పోటీలకు ఎంపికైన హాకీ క్రీడాకారులు రావుల మురళి, సింగం మధు, రావుల గణేశ్, కె హేమాద్రిలను బుధవారం నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో హాకీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమామ్ కరీం పాల్గొన్నారు.

డప్పుల పంపిణీ



డప్పులు అందజేస్తున్న దైద రవీందర్

నకిరేకల్ : మున్సిపాలిటీ కేంద్రంలోని చీమలగడ్డలో కోలాట బృందానికి రూ.30 వేల విలువ చేసే డప్పులను కాంగ్రెస్ పార్టీ నాయకుడు దైద రవీందర్ బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్యశ్రీను దైద స్వప్న, నాయకులు గార్లపాటి రవీందర్ రెడ్డి, ముద్దం విజయ్, కందగట్ల వాసు, చెనగాని రాజశేకర్ గౌడ్, సాయి, మహేష్, చెరుపల్లి సైదులు, నక్షత్, సతీష్, పశుపతి, రాంచంద్రయ్య, సతీష్, జానీ తిరుమలమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

'మాదిగలను మోసం చేస్తున్న బీజేపీ ప్రభుత్వం'

నల్లగొండ టౌన్ : ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించకుండా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాదిగలను మోసం చేస్తోందని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ బోడ సునిల్‌మాదిగ, నల్లగొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బకరం శ్రీనివాస్‌మాదిగ ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ కోదాడ నుంచి చేపట్టిన మాదిగల సంగ్రామ పాదయాత్ర బుధవారం జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే పార్లమెంట్‌లో బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మామిడి కరుణాకర్‌మాదిగ, ఇరిగి శ్రీశైలంమాదిగ, గ్యార శ్రీనివాస్, కత్తుల సన్నీ, కొండేటి గోపి, తరి కొండల్, మామిడి వెంకటేష్, కొమిరె స్వామి, బొజ్జ దేవయ్య, నాగరాజు, రాంరాబు, రమేష్, నవీన్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు అన్యాయం చేసిన కేసీఆర్



మాట్లాడుతున్న కట్టెకోలు దీపేందర్

నల్లగొండ టౌన్ : ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీలకు అన్యాయం చేశారని బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపేందర్ ఆరోపించారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖాళీ అయిన మూడు ఎమ్మెల్సీ స్థానాలకు గాను 3 స్థానాలను కూడా అగ్రవర్ణాల వారినే ఎంపిక చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. జనాభాలో సగానికిపైగా ఉన్న బీసీలకు బీఆర్ఎస్ మొండి చేయి చూపుతోందని విమర్శించారు. ఆయన వెంట జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, నాగరాజు, రాజ్‌కుమార్, వంశీ, శివకుమార్, రవి, గణేశ్, రాజు, సాయిరాం తదితరులు ఉన్నారు.

చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

నార్కట్‌పల్లి : భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పున్న కైలాస్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో కోమటిరెడ్డి అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఫిర్యాదు చేశారు. అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదన్నారు. కోమటిరెడ్డి అభిమానుల మనోభావాలు దెబ్బదినేలా కైలాస్ మాట్లాడడం సరికాదన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం



మహిళను సన్మానిస్తున్న నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



నకిరేకల్ : చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



మునుగోడు : మహిళలను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల



బహుమతులు అందజేస్తున్న దుబ్బాక నర్సింహారెడ్డి



నకిరేకల్‌లో కేక్ కట్ చేస్తున్న వేముల వీరేశం



కేతేపల్లిలో..



నల్లగొండలోని పెన్షనర్ల భవన్‌లో..



నల్లగొండలో చీరలు పంపిణీ చేస్తున్న రామకృష్ణ



నల్లగొండలో ఉపాధ్యాయురాలికి సన్మానం

నల్లగొండ టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక టీఎన్‌జీఓ భవన్‌లో ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం రెండు రోజుల పాటు నిర్వహించిన ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన మహిళా ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, డీఎంహెచ్‌ఓ డాక్టర్ అన్నిమళ్ల కొండల్‌రావు, శ్రీనివాస్, టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు మంత్రవాది శ్రవన్‌కుమార్, కార్యదర్శి కె.కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

నల్లగొండ టూటౌన్ : మహిళా సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లగొండ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో స్థానికంగా ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథి హాజరై మాట్లాడారు. అనంతరం మహిళలను శాలువాలతో సన్మానించారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భాస్కర్‌రెడ్డి, ఆర్డీఓ జయచంద్రారెడ్డి మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కమిషనర్ రమణాచారి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, పట్టణ ప్రణాళిక అధికారి నాగిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

నల్లగొండ టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని పారంభించిందని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మాన్యంచెల్క అర్బన్ హెల్త్ సెంటర్‌లో ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అన్నిమళ్ల కొండల్ రావు డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, డాక్టర్ ఇక్తియార్, అరుంధతి పాల్గొన్నారు.

నకిరేకల్ : బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం మహిళా దినోత్సవం సందర్భంగా స్థానికంగా జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులను సత్కరించారు. మహిళా సంఘాలకు రాయితీ రుణాల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేష్, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా చిట్యాలలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళలకు వడ్డీ రాయితీ చెక్కులను అందజేశారు. అనంతరం పలువురు మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ కొలను సునిత, వైస్ ఎంపీపీ మర్ల అలివేలు, ఎంపీడీఓ బి.లాజర్, సర్పంచ్ వాణి, ఎంపీటీసీ పద్మ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కట్టంగూర్ : మహిళల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన ప్రారంభించి మాట్లాడారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, జెడ్పీటీసీ తరాల బలరాములు, తహసీల్దార్ దేశ్యానాయక్, వైస్ ఎంపీపీ గడుసు కోటేశ్వర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, వైద్యాధికారి శ్వేత తదితరులు ఉన్నారు.

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పలువురు మహిళలను నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మహిళలకు పొదుపు సంఘాల వడ్డీ రాయితీ చెక్కులను పంపిణీ చేశారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి తదితరులున్నారు.

మునుగోడు : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తరువాత బీఆర్ఎస్ పరిపాలనలో మహిళలకు తగిన ప్రాధాన్యత లభిస్తోందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం ప్రభుత్వ ఆధ్వర్యంలో మునుగోడులో నిర్వహించిన మహిళా దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం పలువురు మహిళలను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి, నియోజకవర్గంలోని ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మన్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అన్నిశాఖల మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మహిళా సాధికారతే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మహిళా దినోత్సం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో మహిళల ప్రత్యేక వైద్య గదిని ఆయన ప్రారంభించి, మహిళా వైద్యులను, వైద్య సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించి మాట్లాడారు. డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కృష్ణకుమారి, ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ బచ్చు రామకృష్ణ, మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్, వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్‌గౌడ్ పాల్గొన్నారు.

కార్మికులకు చీరల పంపిణీ

నల్లగొండ : కోటగిరి చంద్రకళ జ్ఞాపకార్థం ఆమె కుమారుడు రామకృష్ణ, కోడలు రమ్యశాంతి మహిళా దినోత్సవం సందర్భంగా వీసీ కేసీజీఎఫ్ నల్లగొండ సహకారంతో వార్డు కౌన్సిలర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. కోటగిరి దైవాదీనం, భాగ్య శ్రీనివాస్, సాయి ధాత్రిక్, దీక్షిత, సంతోష్, వాసవి క్లబ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేత

ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో ముందుంటున్నారని కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. బుధవారం మహిళా దినోత్సవం సందర్భంగా ఎన్‌జీ కళాశాలలో పీసీసీ సభ్యుడు దుబ్బాక నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కోలాటం, ముగ్గులు, క్రికెట్, ఇతర క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం దుబ్బాక నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఏఐసీసీ సభ్యురాలు కత్తి కార్తీక, మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ పాల్వాయి స్రవంతి, చెరుకు లక్ష్మి, కొండేటి మల్లయ్య, దుబ్బాక విద్యుల్లతరెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మాధవి, జెడ్పీటీసీ లక్ష్మయ్య పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

మహిళా దినోత్సవం సందర్భంగా 36, 37వ వార్డుల్లో పనిచేస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను బీజేపీ పట్టణ అధ్యక్షుడు మొరిశెట్టి నాగేశ్వర్‌రావు, ఆయన సతీమణి మమత సన్మానించారు.

జ్యోతిబా పూలే పాఠశాలలో..

మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను, సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కత్తుల శంకర్, సమాచార పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ బొమ్మరబోయిన కేశవులు, వైస్ ప్రిన్సిపల్ అశోకరాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మాతృమూర్తికి సన్మానం

ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మాతృమూర్తి కౌసల్యమ్మను బుధవారం పట్టణంలోని ఆమె నివాసంలో సన్మానించారు. మాలే శరణ్యారెడ్డి, గుండెడ్డి సరోజ, కత్తుల సంధ్య, రావుల శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

బెటాలియన్‌లో ..

నల్లగొండ క్రైం : బెటాలియన్‌లో మహిళా సిబ్బందికి, పోలీస్ కుటుంబాల మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ కమాండెంట్ సాంబయ్య, అసిస్టెంట్ కమాండెంట్‌లు వెంకన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ యూటీఎఫ్ కార్యాలయంలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ మహిళా సభ్యురాలు సీహెచ్.అరుణ, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు లలితాదేవి, వెంకటమ్మ, రాష్ట్ర మహిళా సభ్యురాలు సరళ, జిల్లా ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

ఆడపిల్ల పుడితే ఆర్థికసాయం

ఆడ పిల్ల పుడితే రూ. 5,016 ఆర్థిక సహాయం అందజేస్తానని తిప్పర్తి మండలం సోమోరిగూడెం సర్పంచ్ కోన రజితవెంకన్న అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామంలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉపాధ్యాయులు, ఆశ వర్కర్లు, గ్రామ పంచాయతీ వర్కర్లను బుధవారం మెమోంటోలతో సన్మానించారు.ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి, కార్యదర్శి ఎల్లయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

ఎన్జీ కళాశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా వాకర్స్‌ను సన్మానించారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ పుల్లారావు, పసల శౌరయ్య, జి.లింగయ్య, నిమ్మల భీమార్జున్ రెడ్డి పాల్గొన్నారు.

తపస్ ఆధ్వర్యంలో..

జిల్లా కేంద్రంలోని తపస్ కార్యాలయంలో మహిళా ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేసి సత్కరించారు. తపస్ జిల్లా మహిళా కన్వీనర్ పి.తులసి, కార్యవర్గ సభ్యురాలు రమాదేవి, డాక్టర్ సింధూర, రజిత, డి.సత్యవతి, మమత తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ టౌన్ : స్థానిక పెన్షనర్ల భవన్‌లో మహిళా పెన్షనర్లను ఘనంగా సన్మానించారు. ఎస్.ఆంజనేయులు, నాగమణిరెడ్డి, అనుసూయ, సత్యం, వాసుదేవ్, పుల్లయ్య, కేశవాచారి, పాల్గొన్నారు.

మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో..

అంతర్జాతయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక జీజీహెచ్‌లోని మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్లు, నర్సులను అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, సూపరింటెండెంట్ డాక్టర్ లచ్చు సన్మానించారు. అనంతరం ఆరోగ్య మహిళ హెల్ప్ డెస్క్‌ను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓలు, డాక్టర్లు పాల్గొన్నారు.

బీఎస్పీ కార్యాలయంలో..

వివిధ రంగాల్లో పనిచేస్తున్న మహిళలను బీఎస్పీ జిల్లా కార్యాలయంలో సన్మానించారు. బీఎస్పీ రాష్ట్ర మహిళా కన్వీనర్ నర్ర నిర్మల, జిల్లా కన్వీనర్ కవిత, జిల్లా ఇన్‌చార్జ్‌లు గోవర్దన్, అనిల్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు సైదులు, ఉపాధ్యక్షుడు ప్రసాద్, జనరల్ సెక్రటరీ ఖాసీరామ్ పాల్గొన్నారు.

నకిరేకల్ : ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నకిరేకల్‌లోని గీతా మందిరంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. పూజర్ల శంభయ్య, యానాల లింగారెడ్డి, కౌన్సిలర్లు యాసరపు లక్ష్మీవెంకన్న, పావని శ్రీనివాస్‌రెడ్డి, చెవుగోని రజిత శ్రీను పాల్గొన్నారు.

వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో..

నకిరేకల్‌లో వాసవి వనితా క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ బ్రహ్మదేవర పద్మావతికృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఊర కల్పన శ్రీనివాసులు సహకారంతో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రగతిశీల సంఘం ఆధ్వర్యంలో..

నకిరేకల్‌లో ప్రగతి శీల మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. హంస ఫౌండేషన్ చైర్మన్ చెరుకు లక్ష్మి, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అనసూయ, ప్రతినిధులు కప్పల విజయ తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఆధ్వర్యంలో..

టీఎస్ యూటీఎఫ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నకిరేకల్‌లో మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. జడ్జి కావ్యతోపాటు మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. డాక్టర్ రాపోలు మంజుల, యూటీఎఫ్ జిల్లా మహిళా కన్వీనర్ చింతమళ్ల వరలక్ష్మీ, జిల్లా కార్యదర్శి మదుసూదన్‌రెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

చిట్యాల : మున్సిపాలిటీలో పనిచేస్తున్న మహిళా కార్మికులకు, ఆశ కార్యకర్తలకు మహిళా దినోత్సవం సందర్భంగా నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఉద్దీపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమకూర్చిన చీరలను బుధవారం చిట్యాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం అందజేశారు. వెలిమినేడు సర్పంచ్ దేశబోయిన మల్లమ్మపాపయ్య, నాయకులు బట్టు అయిలేష్, ఏర్పుల పరమేష్, మోహన్, కోనసం అశోక్, జిట్ట సైదులు, జిట్ట భిక్షం, మదన్, జిట్ట శేఖర్, సల్లా రాజు పాల్గొన్నారు.

వెలిమినేడులో..

వెలిమినేడు గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న మహిళా కార్మికులను, అంగన్‌వాడీ టీచర్లను, ఆశ కార్యకర్తలను, వీబీకేలను, ప్రైవేటు ఉపాధ్యాయినులను ఆ గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్రూరి శ్రీశైలం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యదర్శి మంకాల ముత్యాలు, ప్రభాకర్, కూరాకుల విజయ్ పాల్గొన్నారు.

కేతేపల్లి : మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఉద్దీపన ఎడ్యుకేషన్ ఫౌండేషన ఆధ్వర్యంలో బుధవారం కేతేపల్లిలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, గ్రామ పంచాయతీ మహిళా సిబ్బందికి, మహిళా సంఘాల సభ్యులకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుత్త మంజుల మాధవరెడ్డి, స్థానిక సర్పంచ్ జటంగి ముత్తమ్మ, కొర్లపహాడ్ ఎంపీటీసీ ఎడ్ల సంధ్యప్రవీణ్, మాజీ ఎంపీటీసీ మట్టి సునీతసల్మాన్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉద్దీపన ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సహకారంతో మండలకేంద్రంలోని జీపీ కార్మికులను, అంగన్‌వాడీ టీచర్లను, ఆశ వర్కర్లను ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య సన్మానించి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళా సర్పంచ్‌లను సన్మానించారు. మాజీ జెడ్పీటీసీ మాద యాదగిరి, సర్పంచ్‌లు చెనగోని సతీష్ ఉన్నారు.

శాలిగౌరారం : మండలకేంద్రంలోని స్త్రీశక్తి భవన్‌లో జాతీయ మానవ హక్కుల సమాఖ్య ఆధ్వర్యంలో ఐకేపీ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, మండల సమాఖ్య ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ లక్ష్మయ్య, ఏపీఎం జానకి, జాతీయ మానవ హక్కుల సమాఖ్య ఉమ్మడి జిల్లా కన్వీనర్ వీపూరి పరాంకుశం, మండల అధ్యక్షుడు అల్లె రాములు, ప్రధాన కార్యదర్శి సిలువేరి కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చండూరు(గట్టుప్పల) : గట్టుప్పల మండల కేంద్రంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భర్తను కోల్పోయి తమ పిల్లలను చదివించుకుని, వారు ఉద్యోగాల సాధించే వరకు అండగా నిలిచిన మహిళలు పగిళ్ల లక్ష్మమ్మ, పున్న సక్కుబాయిలను సర్పంచు ఇడెం రోజా సన్మానించారు.

సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించాలి



రైతులకు సూచనలు ఇస్తున్న ఏఓ

కేతేపల్లి : వరి సాగులో రైతులు ఎప్పటికప్పుడు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కేతేపల్లి ఏఓ బి.పురుషోత్తం సూచించారు. మండలంలోని బొప్పారం గ్రామంలో యాసంగి సీజన్‌లో రైతులు సాగు చేసిన వరి పొలాలను బుధవారం వ్యవసాయ అధికారులు పరిశీలించారు. ప్రస్తుతం వరిలో అగ్గి తెగులు, పాముపొడ తెగులు, కాంగం తొలుచు పురుగుల ఆశించినట్లుగా గుర్తించామన్నారు. వాటి నివారణకు తీసుకోవాల్సి సస్యరక్షణ చర్యలపై వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓ వీరేష్, ఆర్ఎస్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అవుదొడ్డి లింగయ్య, రైతులు ఇస్తారి, నర్సయ్య, సైదులు, జానమ్మ, లింగయ్య పాల్గొన్నారు.

శివన్నగూడలో హోలీ సంబరాలు

మర్రిగూడ : మండలంలోని శివన్నగూడలో బుధవారం హోలీ సంబరాలు జరుపుకున్నారు. శ్రీనీలకంఠ రామస్వామి మహోత్సవాల్లో భాగంగా రథోత్సవం ముగిసిన మరుసటి రోజు గ్రామస్తులు హోలీ పండుగను జరుపుకోవడం ఆనవాయితీ. కార్యక్రమంలో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నియోజకవర్గ కార్యదర్శి సుంకరి మల్లేష్‌గౌడ్, మల్లం ఆంజనేయులు, చింతపల్లి గణేశ్, శివ, రాజశేఖర్, మహేష్, వెంకటేష్, మహేందర్, శ్రీను, గిరి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రీకనకదుర్గ ఆలయ వార్షికోత్సవం



వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

చిట్యాల : పట్టణంలోని శ్రీకనకదుర్గ ఆలయ 20వ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గణపతి పూజ, స్వస్తివాచనం, దుర్గాహోమం నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఒడి బియ్యం పోశారు. వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ శీలా సత్యనారాయణ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, జిట్ట పద్మబోందయ్య, నాయకులు గుండెబోయిన సైదులు, వనమా వెంకటేశ్వర్లు, దాసరి నర్సింహ పాల్గొన్నార



ఒడిబియ్యం పోస్తున్న మహిళలు

'ఇంటింటికీ టీడీపీ'ని విజయవంతం చేయాలి

నాంపల్లి : ఇంటింటికీ తెలుగు దేశం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి అయిలయ్య అన్నారు. బుధవారం నాంపల్లి మండల కేంద్రంలో టీడీపీ మండల కన్వీనర్ మొగుదాల పార్వతమ్మ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. టీడీపీ పాలనలోనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మక్కన అప్పారావు, లింగయ్య, దోమల వెంకన్న, మంగి మహేష్, లాల్‌బాలు, దానబోయిన నరేష్, పగడాల లింగయ్య, గుర్రం భర్తయ్య తదితరులు ఉన్నారు.

● మహిళలకు సన్మానం











వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన మహిళలను అంర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు. – సాక్షి నెట్ వర్క్ నల్లగొండ

ఘనంగా శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

మిర్యాలగూడ: వేములపల్లి మండలంలోని సల్కునూరు గ్రామంలో ఉన్న స్వయంభూ శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణోత్సవాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. వేద పండితులైన కారంపూడి సింగాచార్యుల ఆధ్వర్యంలో శ్రీలక్ష్మీనరసింహస్వామిని, ఆండాలు అమ్మవారిని పట్టువస్త్రాలతో అలంకరించి కల్యాణ మండపానికి తీసుకువచ్చి కల్యాణాన్ని జరిపించారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బీఎల్ఆర్, ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ స్వామివారి కల్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు గణేష్ యూత్ సభ్యులు అల్పాహారం ఏర్పాటు చేశారు. నీలా భిక్షమయ్య /జ్ఞాపకార్థంగా ఆయన భార్య పాండారమ్మ, కుమారుడు నీలా సత్యనారాయణ అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ అంకెపాక రాజు, ఎంపీటీసీ గడ్డం రాములమ్మ పాల్గొన్నారు.

గోవృషభ కల్యాణోత్సవం

మిర్యాలగూడ: వేములపల్లి మండలంలోని ఆమనగల్లులో శ్రీపార్వతీరామలింగేశ్వరస్వామి వారి జాతర చివరి రోజైన బుధవారం గోవృషభ కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. కేతేపల్లి మండలం భీమారం గ్రామానికి చెందిన ఏర్పుల చౌడయ్య, కవిత దంపతులు కోడెను, కేతేలపల్లి మండలానికి చెందిన చలికొలమల అనంతచారి, మంగమ్మ దంపతులు ఆలయానికి ఆవును అందజేశారు. అనంతరం వాటిని గ్రామంలో వదిలారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ నల్లమేకల వెంకన్న, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కోల పాపయ్య, గురువారావు, రామాంజనేయులు, అబ్రహం, రవి,రమేష్‌రావు పాల్గొన్నారు.

బహుమతులు అందజేత

మిర్యాలగూడ: బీఆర్ఎస్ పాలనలోనే దేవాలయాలు అభివృద్ధి చెందుతున్నాయని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. మంగళవారం రాత్రి వేములపల్లి మండలంలోని ఆమనగల్లు గ్రామంలో శ్రీపార్వతీ రామలింగేశ్వర స్వామి జాతర సందర్భంగా నిర్వహించిన కబడ్డీ, కోలాట పోటీల్లో విజేతలకు ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థతో కలిసి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మేకల వెంకన్న, ఎంపీటీసీ మేక లలిత, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, కోల పాపయ్య, గురువారావు, పేరాల కృపాకర్‌రావు, ధర్మకర్తలు జయమ్మ, సంధ్య, వెంకన్న, అంజయ్య, సతీష్, రమేష్‌రావు, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న ఎంపీ